# PROPHETIC REVELATION



# ఇరువురు
# ఏక శరీరమై యుందురు

## (TWO SHALL BE ONE FLESH)

ఎందుకు

పురుషుడు

మరియు స్త్రీ ?

చెవి గలవారు వినునుగాక !

# PROPHETIC*REVELATION

**Ghim Moh Estate Post Office • Box 333**
**Republic of Singapore 912742**

**Internet Website address: www.propheticrevelation.net**
[Mirror site: www.propheticrevelation.com

Email address: richardgan@propheticrevelation.net

**First Print in Telugu - 2010** **Copies : 1000**


*The Eagle screams…*



*…the Dove leads.*

This brochure is made available to you through the Love and contributions of the Believers of the *Endtime Message* around the world. It is published and distributed by **PROPHETIC*REVELATION** with the prayer that the Word presented in the message will become a Living Revelation to you and that you may stand and bear the Name of the Lord Jesus Christ faithfully before all men.

Additional copies of this or any previous issue will be supplied FREE upon request, while stocks last, to individuals desiring to know the *'Message of the Hour'*.

~~~~~~~~~~~~~~~~~~~~~~~~

Any offering intended for this Ministry must be made payable in Singapore dollars to Richard Gan only. Nothing else must be written on the cheque, bank draft, postal order or money order. **PROPHETIC*REVELATION** is not a society or a religious organisation and, therefore, does not have a banking account. All offerings are gratefully acknowledged and, unless otherwise specified, are used to defray the printing costs of this brochure.

Additional copy of this particular brochure may be available.
**Pastor B. Sadanandam,** Ambedkar Nagar, Pedakakani Post,
Guntur Dist. (A.P.) - 522 509. Cell : 9247520978


**This brochure cannot be sold or used in any way for the soliciting of funds.**



Published by Richard L. S. Gan

Printed by : పాస్టర్ బి. సదానందం, అంబేద్కర్‌నగర్, పెద్దకాకాని పోస్ట్, గుంటూరు జిల్లా, **522 509**

Printed at : Vijaykrishna Graphics, Guntur - 522 003.
~~~~~~~~~~~~~~~~~~~~~~~~

# TWO SHALL BE ONE FLESH

# ఇద్దరూ ఏక శరీరులగుదురు

రిచర్డ్ గ్యాన్

దేవుడు – మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను, ఆకాశ పక్షులను, పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను.

దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందువాని సృజించెను. స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను ! దేవుడు వారిని ఆశీర్వదించెను ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరుచుకొనుడి సముద్రపు చేపలను, ఆకాశ పక్షులను భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది 1:26–28)

దేవుడైన యెహూవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. (ఆది 2:7)

కాబట్టి పురుషుడు తన తల్లిని తండ్రిని విడిచి తన భార్యను హత్తుకొనును వారు ఏకశరీరమైయుందురు (ఆది 2:24)

దేవుడు భూమ్యాకాశములను సృజించిన తరువాత తాను ఏర్పరచిన ప్రకృతిని నిండించునట్లుగా ప్రాణమున్న జీవులను కలుగచేసెను. అయిదవ దినమందు సముద్రము నందలి చేపలను ఆకాశము నందు ఉండునట్లు పక్షులను కలుగ చేసెను. ఆరవ దినమందు భూమిపైన నివసించు జంతువులను కలుగచేసెను. అనగా అతిచిన్నదాని మొదలుకొని పెద్ద జంతువుల వరకు ప్రతిది కూడా ఒక జత చొప్పున ప్రతి వాటిని వాటి వాటి జాతి ప్రకారము కలుగచేసేను. ఆయన ఏ ఒక్క జాతిని కూడా (ఒంటరి) ఒక్కటిగా మాత్రము చేయలేదు. అలాగు చేసిన తరువాత దేవుడు వాటిని ఫలించి, విస్తరించి తమను పోలిన జీవులతో భూమిని నిండించమని ఆజ్ఞాపించెను.

అయితే నరుని కలుగ చేసిన విధము అన్నిటి కంటే వేరుగా వుంది. నరుడు మొదటి ఒక ఆత్మగా దేవుని స్వరూపంగా చేయబడినాడు. తరువాత నేల మట్టితో చేయబడిన శరీరమందు జీవించెడు జీవాత్మగా చేయబడినాడు. నరుడు ఆత్మరూపంగా చేయబడినప్పుడు స్త్రీ మరియు పురుష గుణ లక్షణములు కలిగినవానిగా చేయబడెను. ఎందుకనగా ఆత్మ లింగభేదమును కలిగియుండదు. జడత్వముగా ఉంటుంది. దేవుడు ఆత్మయైయున్నాడు మరియు నరుడు (ఆదాము) మొదట ఆత్మగా చేయబడినాడు (ఆది 1:27 వచనాలను 1:26తో పోల్చి చదువగలరు.

# KINGDOMS రాజ్యములు

మనం గమనించినట్లయితే ప్రాణముండి చలించెడి జీవులను గురించి మాత్రమే ఆదికాండము 1వ అధ్యాయంలో వ్రాయబడినది. జంతువులు మరియు వృక్షములను రెండు రకాలైన రాజ్యములుగా పేర్కొనవచ్చు. దేవుడు ప్రతిదానిని అనగా ప్రాణమున్న, చలించెడి వాటిని ఆడవిగాను, మగవిగాను చేసెను. ప్రాముఖ్యంగా జంతువులలో చూస్తే వాటిని మగగా చేసెను. కానీ మొక్కలలో చూస్తే ఎక్కువగా ద్విలిగంకాలుగా చూస్తాము. స్త్రీ పురుష యంత్రాంగములు ఒకే మొక్కలో వున్నప్పటికీ విడివిడిగా వుండుట చూస్తాము. కేసరాలు అనేవి పురుష భాగంగా (మగ, ఆడ అనే అర్థమును వినగల చెవిగలవారు గ్రహించుదురుగాక) ఇది పరాగ రేణువులను (పుప్పోడి) ఉత్పత్తి చేస్తుంది. ఈ (పుప్పోడి) పురుషకణం అండాశయంలోని అండమును ఫలదీకణము ద్వారా ఫలింప చేస్తుంది.

కంటికి కనబడని సూక్ష్మజీవులను గురించి ఆదికాండములో వ్రాయబడలేదు వీటిని చూడాలంటే మైక్రోస్కోప్ వంటివి అవసరమవుతాయి. అలాగే కనబడని దేవుని యొక్క ఆత్మీయ భావన (అనుభవం) దర్శించటానికి పరిశుద్ధాత్మ అవసరమైయున్నది. సూక్ష్మజీవులు పునరుత్పత్తి అవాయవములను కలిగియుండవు. అవి Neutor Gendor వుంటాయి. ఈ జీవులు విభజింపబడని ఏకభాగపు జీవమును కలిగి వుండి తమ నుండి తమను పోలిన జీవును ఉత్పత్తి చేస్తాయి. దీనినే విజ్ఞానశాస్త్రము (సైన్స్) మైటాసిస్ కణవిభజన అని అంటుంది. దీనిని పరిశీలించినప్పుడు మనకు ఒక అనంతమైన శక్తిగల ఒకేఒక సర్వశక్తుడైన దేవుని ఆత్మజ్ఞాపకం వస్తుంది. ఆ శక్తి వలన సృష్టి చేయబడుతుంది. తనను పోలిన వాటిని తాను ఉత్పత్తి చేసుకొనవచ్చున అని గ్రహింపు కలుగుతుంది. ఎందుకంటే ఒకే ఒక్క దేవుని యొక్క జీవము వలన సమస్తము చేయబడినవి. కాబట్టి సృష్టియావత్తు ఒక్క సర్వశక్తిగల దేవుని(లో) నిత్యజీవపు ఆత్మ నుండి ఏర్పరచబడినది. అంతే కాని (మగ్గురుగా వున్న త్రియేక దేవుని వలననో, త్రిత్వమైన వారి వలననో కలుగలేదు).

దేవుని యొక్క ఆలోచన ఖచ్ఛితమైనది. సంపూర్ణమైనది, ఇది కంటికి కనబడనివైనా కంటికి కనబడేవయినా కూడా దేవుడు సరి అయిన విధంగా సారూప్యత కలుగ చేయుటనుబట్టి సర్వశక్తిగల దేవుని యొక్క ఖచ్ఛితత్వమును తెలుసుకోగలము. కనబడనివైనా, కనబడేవైనా, సాధారణమైనవి అయినా సంక్లిష్టతగలమైనా మగ అయినా, ఆడ అయినా ఒకదాని కొక్కటి అనుబంధపరచు గుణలక్షణాలను పొందుపరచినాడు. ఇదంతా చూడటానికి వేరువేరు ముక్కలుగా వుండి అర్థంగాని పజిల్‌గా వున్న భాగాలను ఒకసరియైన ప్రణాళిక ప్రకారంగా జతపరచినప్పుడు దాచబడిన ఒక ఆకారము వస్తుంది. అప్పుడ ఆ ముక్కలు ఖచ్ఛితంగా ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. ఇలాగే సృష్టి దేవుని సొంత చిత్తమునుబట్టి ఏర్పరచబడినవే. దేవుడు ప్రతి దానికి ఒక కాలమును మరియు ఒక ఉద్దేశ్యము కాలానుగుణమైన కలిగియున్నట్లు గ్రహించాలి. దీనిని ప్రతి ప్రాణి కాలానుగుణంగా నిర్ణయించబడిన విధంగా నేరవేర్చాలి.

తరువాత దేవుడు నేల మట్టిలో ఒక భౌతికమైన కనబడే శరీరమును తయారు చేసి దానిలో కనబడని ఆత్మ స్వరూపియైన నరుని (ఆదాము) వుంచి తాను చేసిన భూమిపైన ఉంచాడు. ఎందుకనగా భూమిపైనగల ప్రతి దానిలో కలిసిపోయి ఉండుటకు భౌతిక శరీరముగల మానవుడు ఒక ఆధారరేఖగానూ కేంద్రీకంగాను వున్నాడు. ఒక వైపు చూస్తే ఆత్మగా వున్నాడు. మరొక విధంగా శరీరధారిగా ఈ లోకంలో వున్నాడు అంటే నరుడు రెండు ప్రపంచములకు ఏక కాలంలో ప్రతినిధిగా వున్నాడు. (ఒకటె ఆత్మరూపంగా పరలోకరాజ్యం, రెండు శరీరధారిగా భూమిపైన) ఇంకా చూస్తే నరుడు క్రీస్తునందు చేయబడిన ముఖ్య ఉద్దేశ్యమైయున్నాడు.

నరుడు పక్షులతోను, జంతువలతోను సహవాసం కలిగియున్నాప్పటికీ ఒక్కడిగా

యున్నాడు మానవుడు పక్షులవలె, జంతువలవలె కాక దేవుని యొక్క స్వరూపంలోను పోలికలోను చేయబడ్డాడు అందువలన సృష్టిలోని ఏది కూడా నరునికి సరియైన సహకారిగా లేకపోయెను. (ఆత్మీయంగా జ్ఞానం విషయంలోనూ, బావావేశ ప్రకటనలోను, భౌతిక అవసరతల విషయంలోను) ఎందుకనగా ఆదాము వాటిలో భాగముగల వాడు కాకపోవటమే నిజానికి నరుడు భూమిపైన సమస్తమునులోబరచుకొని పాలించుటకు అధికారము గల వాడుగా చేయబడినాడు. అయితే పాపము వలన అతినిస్థితి జంతువుల కంటే కూడా తగ్గించబడినది (విలాప 3:18–20)

"అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగ చేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్క టెముకలలో ఒకదానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చివేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రకటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొని వచ్చెను అప్పుడు ఆదాము ఇట్లనెను. నా ఎముకలలో ఎముక, నా మాంసములో మాంసము ఇది నరునిలో నుండి తీయబడెను కనుక నారి అనబడును. (ఆది 2:24)

**స్త్రీ పురుషుని నుండి తీయబడినది** పురుషుని యొక్క అవసరత కొరకు మాత్రమేకాక సహవాసము కొరకును సహాకారిగాను ఉండు నిమిత్తం చేయబడెను. పురుషుని. ప్రక్క భాగం నుండి తీయబడెను కనుక పురుషునితో సమానముగా ఎంచబడెను. కాని ఆస్థితిని అవ్వ పాపము చేయుట ద్వారా కోల్పొయెను. (ఆది 3:168)... అతడు నిన్ను ఏలును అని చెప్పెను. నిజమునకు ఆదాము అవ్వలు ఇరువురు కూడా దేవుని ఆశీర్వాదించిన ఆజ్ఞను (అనగా మీరు ఫలించి, అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరచుకొనుడి. (ప్రతి జీవిని ఏలుడని చెప్పెను) (ఆది 1:28) నేరవేర్చుటకు సమాన సహబాధ్యతను కలిగియుండిరి. అయితే ఈ ఆజ్ఞ నరుడు ఆత్మరూపంగా ఉండగానే ఇవ్వబడినది. దీనిని బట్టి దేవుని యొక్క ఆత్మీయ కుమారులతో (ఆత్మ వలన కలుగు) భూమిని నిండించాలని ప్రతిదీ జీవవాక్యము ద్వారా రూపుదాల్చి జన్మించాలనేది దేవుని సంకల్పమని (గ్రహింస్తాము)

జంతువుల మాదిరిగా కాక నేలమంటి నుండి నరుడు చేయబడినప్పుడు ఒక్కడిగానే ఉన్నాడు. ఇక్కడ దేవుడు మనకు ప్రత్యక్షత కలుగ చేయ ఉద్దేశించిన మర్మం చూద్దాం ఇది ఒక్కడే అయిన క్రీస్తుకునూ ఆయన వధువుకునూ (సంఘము) సాదృశ్యంగా వున్నది కల్వరిలో సంఘము భూమిపైన విడువబడినది. అలాగే అవ్వ ఆదాము యొక్క ప్రక్కటెముకలో నుండి తీయబడక ముందు ఆదాములో వున్నట్లు చూస్తాము. ఎందుకంటే అవ్వ ఆదాము వలే నేల మట్టి నుండి చేయబడలేదు. అలాగే ఒక స్వతంత్ర వ్యక్తిత్వము కొరకు కూడా చేయబడలేదు. అంతే కాదు భూమి మీద గల స్త్రీ జీవుల వలే ప్రత్యేకంగా చేయబడలేదు. ఆమె ఆదాము శరీర భాగము నుండి చేయబడినది. నరుని నుండి తీయబడినది అని పేర్కొనబడినది. సృష్టిలో మోసపరచబడిన దానిగా అవ్వను పేర్కొనెను. (1Thimoti 2:13-14)

ఆదాము ప్రక్క భాగము నుండి తీయబడి స్త్రీగా చేసినప్పుడు ఆత్మ వలన ఆదాము ఇలా ప్రవచించెను. "నాయెముకలలో ఒక ఎముక, నా మాంసములో మాంసము ఇది నరునిలో నుండి తీయబడెను కనుక నారి అనబడును. కాబట్టి పురుషుడు తన తల్లిని తండ్రిని విడిచి తన భార్యను హత్తుకొనును వారు ఏక శరీరమై యుందురు" (ఆది 2:23–24)

అవును ఆ విధంగా పురుషుడు, స్త్రీ ఇద్దరు వేరు వేరు వ్యక్తులుగా (శరీరాలుగా Flesh) వున్నారు. అయితే వారి ప్రవృత్తిని బట్టి ఒకే పదార్థముతో చేయబడిన ఒక్క శరీరంగా వున్నారు (One Flesh of the same Substance) పురుషుని మరియు స్త్రీ యొక్క ఏకత్వమును గురించి దేవుని వాక్యము ఈ విధంగా ప్రవచించినది. (ఆది 2:23–24)

# ERRONEOUS TEACHINGS అబద్ధ బోధలు

1 తిమోతి 4:6 ద్వారా అపోస్థలుడైన పౌలుగారి ద్వారా దేవుని ఆత్మ ఏ మాత్రం పొరపాటు లేకుండా ఆదియందు జరిగిన దానిని గురించి తెలియచేసినది. దీనిని నేడు మనం కూడా అన్వయించుకోవచ్చును. మోసపరచు ఆత్మలు విశ్వాసులైన వారిని వాటి శక్తి కొలది అబద్ధ బోధతో దయ్యపు సిద్ధాంతములతో చిక్కించుకొని సత్యము నుండి వారిని ప్రక్కకు నడిపించుచున్నవి.

మనము చూసినట్లయితే ఏర్పరచబడిన సంఘము వాటి శాఖల ఆచారపూర్వక బోధల ద్వారా అనేక విధములైన తప్పుడు సిద్ధాంతములను వ్యాపింప చేస్తున్నాయి. వారు దేవుని యొక్క వాక్యమునకు కాలనుగుణమైన అర్థాలను జతపర్చి బోధిస్తున్నారు. ఇదే విధంగా అనేక మంది అంత్యకాలపు వర్తమానము నందు వున్నవారు కూడా వున్నారు. నేటి లవోలోదికయ సంఘ కాలమునకు దైవవర్తమానికుడైన విలియమ్ మారియన్ (బ్రాన్హంగారు బోధించిన అంశాలను, సిద్ధాంతాలుగా మార్చుతున్నారు. దీనిలో భాగంగా వారు బోధించిన అంశాలకు ఆధారంలేని విషయాలను జతపరచుచున్నారు. ఈలాంటి అనేక అంశాలలో ఒకటి. ఆదాము అవ్వలు శరీర కలయిక వలన కాకుండా “వాక్యమును ఉచ్చరించుట ద్వారా” (Speaking the Word) సంతానమును పొందాలని... దీనిని (బ్రాన్హంగారు బోధించినట్లుగా వారు చెబుతారు. మరైతే వారు నమ్ముతున్న ప్రకారంగా ఆదాము అవ్వలు సంతానం కొరకు ఎప్పుడైతే దేవుడు తమకు ఇచ్చిన లైంగిక అవయవములను ఉపయోగించారో అప్పుడే వారు పాపము చేశారని అందుకుగాను వారు దేవుని మహిమ నుండి దూరపరచబడిరి అని చెబుతారు. ఈ ఆలోచన ఎంత అవివేకమైనదో గమనించండి?

దేవుని పరిశుద్ధులారా విలయమ్ మారియన్ (బ్రాన్హాగారు ఈ విధమైన విషయాలను బోధించగలరని నమ్ముతున్నారా. ఈ విధమైన లేఖనాధారం లేని బోధలు ఎవరి నుండి వస్తున్నాయని మనం చూస్తే సర్వాధికారముగల దేవుని స్వరమును ఆస్వరము యొక్క అక్షరార్థమును పరిశుద్ధ లేఖనాలలో నుండి గుర్తించని, గ్రహించని వారి నుండి మాత్రమే అని తెలుస్తుంది. బైబిలును కాక వారు విలియమ్ మారియన్ (బ్రాన్హాంగారి టేపులలోని వర్తమానమును వారు ఖచ్చితమైనదిగా బావిస్తారు. ప్రవక్తగాని దేవుని యొక్క నిజసేవకులెవరైనాగాని దేవుని వాక్యమును వివాదాస్పధమైనదిగా చెప్పగలరా ? దేవుని వాక్యము అనగా దేవుని యొక్క ఉరీము, తుమ్మము. దేవుని వాక్యము మనకు సత్యమైన భోధన ద్వారానే వెలుగును కలిగిస్తుంది తప్ప అబద్ధ బోధ ద్వారా మనలో ఎలాంటి స్పందన కలిగించదు ఇది ఒక విధముగా నిజవాక్యమునకు పరీక్షగాయున్నది. ఆమెన్

రెండు రకాల భావనలు కలవు. 1) స్త్రీ పురుష కలయికలేని, అనగా పలుకుట ద్వారా జీవము (ఉనికిలోనికి) జీవిగా మారుతుందని కొందరు సేవకులు బోధిస్తుంటారు. ఈ మొదటి భావన ప్రకారం. ఆదాము దేవుని చేత పలుకబడిన మాట వలన చేయబడినాడని అలా ఏర్పడిన దేవుని కుమారుడైన ఆదాము కూడా వాక్యము పలుకుట వలన నేలమట్టి నుండి కుమారులను, కుమార్తెలను కలుగచేయునట్టి శక్తి (దేవునివలే) గలదని, ఆదాము లైంగిక కలయిక కొరకు ఉద్దేశింపబడినవాడు కాదని సంతానము కొరకు తన భార్యతో కూడుట దేవుని చిత్తము కాదని అంటారు (గమనిక :- కొన్ని సంవత్సరముల క్రిందట ఉగాండాలో సేవకుల సదస్సు జరిగినది. అక్కడ పై విధమైన ఉద్దేశాలను బోధించే ఇద్దరు బ్రెన్హామైట్స్ నా యొద్దకు వచ్చి వారి ఉద్దేశాలు నిజమను విధంగా మాట్లాడుచుండిరి. వారి వర్తమానములో ఒక్క చోట కూడా బైబులులోని వచనాలను ఆధారంగా చూపించలేకపోయారు. ఆ సమయములో దేవుని ఆత్మ

వారిని ఒక ప్రశ్న అడగమని నాలో ప్రేరణను కలుగ చేసింది. అదేమిటంటే మానవ శరీరంలోని ప్రతి అవయవము ఒక పనిని (ఉద్దేశింపబడి దానిని) చేయు నిమిత్తం కలుగజేయబడినవి కదా మరి అవ్వకు దేవుడు ఏర్పరచిన రెండు వక్షములు (స్తనములు) ఎందుకొరకు అని ? (తల్లిగా (వున్నట్టి) వక్షముల ఉపయోగము ఏమిటి ? (ఉదా :- హేబేలు) హేబేలు అను మనిషి వాక్యము పలుకుల వలన కలిగెనా ?) సర్వసృష్టి కూడా దేవుని చేత పలుకబడిన మాట వన బాగుగా ఎదిగిన స్థితిలో ఏర్పడెను, మరి అలాంటప్పుడు హేబేలునకు కూడా తన తల్లి వక్షముల పాలు అవసరం లేదు. ఎందుకనగా He was Fully grown మరి తల్లియైన స్త్రీకి ప్రసవము తరువాత మాత్రమే లాక్టెషన్ అనే క్రియ అవసరం లేకుండా స్త్రీ శరీరంలో ఎందుకు ఏర్పడుతున్నాయి ? **రెండువ రకపు బోధను** చూడగా ఇది మొదటి దాని కంటే కొంచెము భిన్నమైనది. ఇది ఏమిటంటే ఆదాము చేయవలసిన పని యేదనగా వాక్యము పలుకుట మాత్రమే అలాగు పలుకుట వలన అవ్వ గర్భము ధరిస్తుంది. ఈ విధానంలో కూడా అవ్వ ఆదాముల కలయిక అవసరం వుండదు. ఇప్పుడు ఈ రెండు రకాల బోధలు నిజమే అయితే దేవుడు పురుషులలో స్పెర్మ్‌తో జోవాను స్త్రీలలో అండాలను స్త్రీ పురుష జననేంద్రములను వ్యర్థంగా అమర్చినట్లే కదా.

పై విధమైన బోధ చెవులకు మంచిదిగా వుండవచ్చుకాని సత్యవాక్యము యొక్క గాక వేర్పు అనుభవము అందించదు. దురద చెవులు గలవారు మాత్రమే ఇటువంటి అనుకూల బోధలకు ఆసక్తి కలిగియుంటారు. కాని దేవుడు ఎన్నికలో ఉన్నవారు మాత్రమే దేవుని వాక్యము ఇలాగు సెలవిచుచ్చున్నది అని నమ్ముతారు. ప్రవక్త ఎన్నడూ కూడా లేఖనాలకు వివాదాస్పదమైన రీతిలో బోధించలేదు. ఆయన అలాగు బోధించడని మనకు తెలుసును. ఆమెన్.

బ్రదర్ బ్రాన్హాం ఉన్నత విద్య అభ్యసించినవాడు కాదు. ఆయన ఒక సాధారణమైన వ్యక్తిగానే యున్నాడు. ఆయన ప్రసంగములు గాలి వాటంవలే కాక సామాన్యత కలిగి సాంకేతికమైన పదాలు కానీ వేద అధ్యాయనపు కలయికలతో కాని ఆయన మాట్లాడలేదు. కాని క్రీస్తు రెండవ రాకడకు ముందు వధువును తిరిగి సిద్ధపరచుటకుగాను మార్గమును బోధించువాడిగా పంపబడినాడు. ప్రవక్త ఏలియా ఆత్మతో అభిషేకించబడినవాడుగా ఉన్నాడు. బాప్తిస్మమిచ్చు యోహాను వలే ఏలియా ఆత్మగలవాడుగా ఉండి పాత నిబంధనలలో మలాకీ 4:5,6 వచనాలను నెరవేర్పును కలిగియున్నాడు. ఆయన మాటలు సంఘములతో ఆత్మ చెప్పు మాటలు వినుటకు చెవిగలవారు మాత్రమే వినునుగాక అనునట్లు దేవుని చిత్తములోని వారు మాత్రమే ఆయన బోధ గ్రహించగలరు.

# దేవుని సంకల్పము - ఆయన ఉద్దేశ్యము - ఆయన మార్గము

"ప్రతి దానికి సమయము కలదు ఆకాశము క్రింద ప్రతి ప్రయత్నమునకు సమయము కలదు" (ప్రసంగి 3:1)

ఇదే దేవుని యొక్క సాధారణ మార్గమైయున్నది. దీని ప్రకారముగా సమస్త సృష్టిని సృష్టిలోని ప్రతి దానిని ఆయన నడుపుటకు సంకల్పముగా కలిగియున్నాడు. దీని ప్రకారముగా భూమిపైనగల ప్రతిదీ దేవుని వలన నిర్ణయించబడిన సమయంలో తన పనిని తాను చేయుచుండెను. ఎప్పుడైతే పాపము లోకములోనికి ప్రవేశించినదో దాని వలన దేవుని సంకల్పము దాని ఉద్దేశ్యము కొరకు నిర్ణయించిన విధానము ఆటంకపరచబడినది. అయితే సర్వశక్తుడైన దేవుడికి మానవుని యొక్క పతనము ఆశ్చర్యపరచలేదు. దీనికి గాను దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా తన నుండి సాతాను దొంగిలించాలనుకున్న దాని కన్నా మరింత శ్రేష్టమైన దానిని దేవుడు తిరిగి పొందుకున్నాడు. అవును ఎందుకనగా మర్మమైయున్న ఆయన చిత్తములో

ఏమి జరుగనున్నదో అది విశ్వాసము ద్వారా మనం ఎరిగియున్నాము (ఎఫెసి 1:9,10) కాలము సంపూర్ణమైనప్పుడు జరగవలసిన ఏర్పాటును బట్టి ఆయన లోన దివ్యసంకల్పమును బట్టి ఆయన పరలోకంలో ఉన్నవేగానీ, భూమి మీద ఉన్నవే కానీ సమస్తమును క్రీస్తు నందు ఏకముగా సమకూర్చవలెనని తనలో తాను నిర్ణయించుకొనెను. దీనిని చెడకొట్టుట సాతాను శక్తికి మించిన పని.

దేవుడు భూమ్యాకాశములను చేసిన తరువాత ప్రతి దానికి ఒక క్రమమైన జీవన విధానమును నిర్ణయించెను. దీని ప్రకారంగా ప్రతి జీవి కాలానుగుణంగా తన జీవనమును జరిగించుచూ ఏ సమయంలో ఏ పని చేయుటకు నిర్ణయింపబడియున్నదో ఆ క్రమమును జరిగించ వలసియున్నది. దానిలో భాగంగానే పరలోకంలోని దేవుడు ఏర్పరచిన వాటి వలన ఆ యొక్క కాలమును గురించిన అవగాహన కలుగ చేస్తాయి. (సూర్య, చంద్ర, నక్షత్రముల గమనము వాటి ప్రభావము) ఇవి భూమిపైన కాలాలను, ఋతువులను ఏర్పరచుచున్నాయి. దీని కనుగుణంగా వాటి వాటి ఫలించు కాలములో ప్రతి ప్రాణి జీవమును కలిగినవన్ని దేవుని చిత్తప్రకారముగా ఫలములు ఇస్తున్నవి. యోహ 5:26, కీర్త 1:3 దీని వలన దేవుని దైవ సంకల్పము ప్రతి దాని పట్ల ఏ విధంగా నెరవేర్చబడుచున్నదో గ్రహిస్తున్నాము.

## దైవ చిత్తమైన కలయిక SEX DEVINE

దేవుడు జీవము కలిగియున్న ప్రతి దాని యొక్క పునరుత్పత్తి గురించిన ఒక స్థిరమైన ఉద్దేశ్యమును ఆలోచనను కలిగియుండి దాని ప్రకారముగా తాను ఒక మార్గమును ప్రక్రియను వాటి వాటికై ఏర్పరచబడిన కాలము, ఋతువులలో జరుగవలెనని నిర్ణయమును చేసియున్నాడు. దేవునిచే నిర్ణయించబడిన కాలమందు మొక్కలలో పురుష భాగముగా వున్న Stamen అనునది ఫలములను ఇచ్చు వృక్షములలో పురుష భాగముగా పని చేయును. ఇది పరాగరేణువలును ఉత్పత్తి చేస్తుంది. (ఇవి పురుష బీజాలు(Male Seeds) గా పని చేస్తాయి) ఎప్పుడైతే ఈ మొక్క పరాగరేణువు స్త్రీ బీజ వాహక రంధ్రము) క్రీలగ్రామును చేరుతుందో అప్పుడు అది స్టిగ్మా (Stigma) ద్వారా అండాశయములోనికి చేరుతుంది. అక్కడ అండముతో స్త్రీ బీజములలో ఫలదీకరణ జరుగుతుంది. ఈ విధమైన ఫలదీకికరణ ప్రక్రియ దేవుడు ఏర్పరచిన మార్గముగా వున్నది. దీని వలన చెట్లు భూమిపైన విస్తరించాలని దేవుని సంకల్పము. ఇలా కాకుండా ఫలదీకీకరణ జరుగని విత్తనములు తమను పోలిన వాటిని పునరుత్పత్తి చేయలేవు. లేక పురుష కణాలు (లేక) స్త్రీ అండాలు తమంతాట తాము విడివిడిగా తమను పోలిన వాటి ఉ త్పత్తి జరగాలంటే స్త్రీ మరియు పురుషకణముల కలయిక తప్పనిసరి అని తెలుస్తుంది. ఇదే **దేవుని యొక్క దైవ చిత్తమైన పునరుత్పత్తికి సంబంధించిన ఆజ్ఞగానున్నది. ఇదే దేవుని యొక్క వాక్యమై వున్నది.** "ఆ ప్రకారంగానే మగ మరియు ఆడ జంతువులు జత కడతాయి. ఇది ఎవ్వరూ కాదనలేని నిజము. దేవుడు వాటిని ఫలించి, విస్తరించ ఆజ్ఞాపించినప్పుడు ఆ ప్రకారంగా ఏమి చేయాలో వాటికి తెలిసే వుండును. వారి శరీర మనస్సులకు దానిని ఎరిగియు గుణగణములు ఇవ్వబడేవుంటాయి".

లేని పక్షంలో ఆ జంతువులు తమను ఫలించమని ఆజ్ఞపించిన సృష్టికర్త ఏమి చేయాలో తెలియని స్థితిలో నిలబడి వుండాలి. ఎప్పుడైనా మనం ఒక మగ కప్పను గాని మగ చేపనుగాని మగ పక్షినిగాని, మగ సింహముగాని పరిశీలించినప్పుడు అవి ఫలించమని పొందిన ఆజ్ఞను బట్టి తమ (స్త్రీ) భాగస్వామి వద్దకు వెళ్ళి ఇలా పలుకవలెను. వాటి జంతువుల భాషలో ఓ ప్రియతమ దేవుడు మనలను ఫలించి విస్తరించమని చెప్పెను కదా దాని కొరకై మనము వాక్యమును (నేల నుండి తీసిన మంటితో) లేక (స్త్రీ గర్భముపై చేతులు వుంచి) ఫలించమని

పలుకవలెను. ఆ ప్రకారముగా వాక్యమును పలికిన తరువాత తమను పోలిన చిన్న జీవులు కలుగుతాయి. కాని భూమి మీద అలా పునరుత్పత్తి జరుగుట లేదు అవును. వాటికి తెలుసు అవి ఎందుకు అలా ఆడవిగానూ మగవిగానూ సృష్టి చేయబడెనో. తమను పోలిన సంతానమును ఈ ప్రపంచంలోనికి తేవాలంటే ఏమి చేయాలో వాటికి తెలుసు శరీరావయవముల దృష్ట్యా అవి ఒకదాని కొరకు మరొకటి ఎంతో అందంగా చేయబడి వున్నవి. అవి ఎద కాలమును ఎరిగియున్నవి. అనగా గర్భమును ధరించు కాలము ?

చెట్లవలెనే మగ జంతువులు కానీ ఆడ జంతువులు కానీ యెదకాలము రాకమునుపు (ఎదకాలము తప్ప) శరీర కలయిక కొరకు ఒకదానితో ఒకటి జత కట్టవు. ఎందువలన ? ఎందుకంటే అలా జతకట్టుట సృష్టికర్తయైన దేవుడు పునరుత్పత్తి నిమిత్తం నియమించిన ఆజ్ఞకు విరుద్ధం అంతేకాక స్త్రీ గర్భములో అండములు సిద్ధపడి యుండవు. కనుక మరియు చెట్లలో స్ట్రాబెర్రి ఫలములు ఎలాగైతే శీతాకాలములో లభించవో అలాగన్నమాట లేకపోతే ఒక పశు వును ఎదకాలమునకు ముందుగా మనము గర్భం ధరింప చేయలేము. మనము ప్రకృతిని చూసినప్పుడు దేవుని యొక్క సహజమైన మూలపుటాజ్ఞ నుంచి విడివడి వ్యతిరేకంగా మానవులు జీవించుచున్నట్లు గ్రహిస్తాము.

# THE TWO TREES ఆ రెండు వృక్షములు

"అప్పుడు తూర్పున ఏదేనులో ఒక తోటను నాటి తాను చేసిన మనిషిని ఆ తోటలో వుంచి అందమైనవియు ఆహారమునకు మంచివైన చెట్లు అన్నింటిని భూమిపై పుట్టించుగాకని చెప్పెను. జీవవృక్షమును మంచి, చెడుల తెలివి ఇచ్చే వృక్షమును ఆ తోట మధ్యలో వుంచెను". (ఆది 2:8,9)

అక్షరార్ధముగా ప్రతి చెట్టు కూడా ఆహారమునకు మంచిదిగా వుండునట్లు చేసెను. అయితే జీవవృక్షము (Tree of Life) మరియు మంచి చెడుల నిచ్చు చెట్టు (Tree of Knowledge of Good and Evil) అనునవి అక్షరార్ధముగా వ్రాయబడినట్లుగా నిజంగా చెట్లు కావు తరతరాల ఆచార సంబంధ వేదాంత వేత్తల యొక్క దృష్టికి అవి నిజమైన చెట్లుగానే కనిపిస్తాయి. వారు ఇలా ఆలోచన చేస్తారు "ఆ తోట మధ్యలో" అనే మాటను బట్టి వారు ఆ విధంగా తలంచుదురు. అంతేకాక తమ ఆలోచనలను తమ తరువాత తరాలకు కూడా అంటగడుచున్నారు. ఈలాంటి వారినే ప్రజలు నిజమైన సందేశకులని బావిస్తారు.

అందువలననే దేవుడు గర్వాంధులకు, తెలివి గలవారి కొరకై తన సృష్టిని గురించిన అనేక విషయములను మర్మముగా వుంచాడు. బావయుక్తముగా వుండునట్లు అనేక చోట్ల హెబ్రి, ఆరామిక్ గ్రీకు పదాలనే బైబిలు నందు నేరుగా వాడబడుట జరిగినది. అలాగే ఆత్మ సంబంధమైన విషయములకై సహజమైన వాటిని (Natural Things) పోలికలుగా తీసుకుని బైబిలు నందు వ్రాయబడినవి.

మనం కొన్ని పదాల యొక్క వివిధ అర్ధములను పరిశీలన చేద్దాము

1. Tree – చెట్టు 2. Garden – తోట 3. Eat – తినుట

(1) లూకా 21:9 మార్కు 8:24, దానియేలు 4:10 సామె 3:18, ఇర్మీయా 31:12, యెషయా 65:3 పరమ గీతము 4:8, సామె 30:20. ఈ యొక్క లేఖన భాగాలు చదివిన తరువాత ఆదికాండము ఏదేనులోని రెండు వృక్షములు. అక్షరాలా నిజమైన చెట్లు కావు కాని అవి దేవుని రెండు ఆజ్ఞలకు సాదృశ్యములుగా వున్నవి. ఈ ఆజ్ఞలు కూడా పునరుత్పత్తికి దేవుడిచ్చిన రెండు అవయవములపై ఆదిపత్యమును కలిగియున్నవి. "In the Middle of the Garden" తోట అనగా మానవుని యొక్క శరీరము అని అర్ధము. ఈ రెండు ఆజ్ఞలు కూడా

(diametrically) ఒకదాని కొకటి ఎదురుగా వున్నవి. ఏదేను తోటలోని వీరిరువురు కూడా మరియు వారిరువురి యెదుట ఈ రెండు వృక్షముల ఫలములలో దేనినైనా అనగా జీవవృక్షమునకు చెంది ఆజ్ఞ (దైవీకమైన మార్గము)ను మరియు మరణమునకు నడిపించు (చెరుపబడిన మార్గము) ఆజ్ఞను “తినుటకు” (eate) అనగా (partake) Choice ఆచరించుటకు వారి ముందే యుండెను. జీవ, మరణములు రెండు. ఈ రెండు చెట్ల నుండి కలుగునట్లు ఏర్పరచియుండెను. బైబిలు గ్రంధమంతటి యందు కూడా జీవ వృక్షమనునది దైవచిత్తమైన జీవమును ఇచ్చునదిగా వున్నది. నిజమునకు దేవుడే అనగా వాక్యమే (ఆజ్ఞ) జీవము కలిగియునది. జీవవృక్షమను జీవ వాక్యముగాను పరిశుద్ధతను నీతి కలిగినదిగాను, సత్యమైనదిగానుయుండెను. సృష్ఠి చేయబడిన ప్రతి దానికి పరలోకమందున్న వాటికి గానీ భూమిపైన వాటికిగాని జీవముగా వున్నది. చివరికి మనము కూడా. జీవ వాక్యము చేత చేయబి జీవ వాక్యమునకు చెందిన వారమే.

**స్త్రీ పురుషుని కొరకు చేయబడినది WOMAN WAS MADE FOR MAN :-**

దేవుడు మట్టి నుండి ఆదామును చేసినప్పుడు ఆదాము ఒక సృష్టమైన శరీరము కలిగిన జీవించు ప్రాణిగా వున్నాడు. అప్పటి నుండి ఆదాము శరీరధారిగా వున్నాడు. ఒంటరి వాడిగా వున్నందున తన నుండి తనను పోలిన వారిని ఉత్పత్తి చేయలేని వాడుగా వున్నాడు. దేవుని చేత తన ఆత్మలో నుండి (స్త్రీ తత్వమును, గుణ లక్షణములను) వేరుపరచి ఒక స్త్రీని రూపొందించి చేయవలసియుండెను. ఇలాగు చేయటంలో దేవుని యొక్క దైవచిత్తమైన ఉద్దేశ్యము ఉండెను. కావును స్త్రీ పురుషునివలె ఉండెను కాని పురుషుడు కాదు (అవ్వ ఆదాము వలె ఉండెను కాని అవ్వ ఆదాము కాదు)

ఆమె ఆదామునకు ఆత్మీయంగాను తెలివితేటల యందును, భావనతోను, మరియు లైంగికతలోను సరిజోడుగా ఉండెను. వారి యొక్క పునరుత్పత్తి అవాయవములు దేవున్ని తండ్రిగా కలిగియుండి ఆయన కొరకై (ఆయన కోసం) సంతానమును కలిగించుటకు మాత్రమే ఇవ్వబడెను.

(నరుడు ఆత్మరూపముగా ఉన్నప్పుడే దేవుడు వారినిలా ఆజ్ఞాపించెను (ఆది 1:28). మీరు ఫలించి వృద్ధినొంది భూమిని నిండించమని. ఆత్మగా వున్నప్పుడు నరుడు తనను పోలిన వారిని చేయటానికి ఆదాము ప్రయత్నించలేదు. ఎందుకనగా తనకు తెలుసు తాను దేవదూతల కంటే కొంచెము తక్కువగా చేయబడెనని భూమిని దానిపైన గల ప్రతి దానిని స్వాధీనం చేసుకొని ఏలవలెనని ఎందుకనగా ఆయన దేవుని కుమారునిగా వున్నాడు అందువలన తన తండ్రి యొక్క ఉద్దేశము ఆయనకు తెలుసు తన సంతానము (దేవుని కుమారులు) ఆత్మ వలన కలుగవలసియున్నదే కానీ సాధారణమైన శరీర కలయికల వలన కాదని.)

**దేవుని వాక్యపు ప్రమేయము వలన మాత్రమే ఆత్మీయ జననం జరుగును.ఎందుకంటే వాక్యమే ఆత్మగానూ జీవముగానూ ఉన్నది కాబట్టి (బైబిలును చదివే వ్యక్తిగా ఆది 1:28 వచనాన్ని ఎన్నో సార్లు చదివి వుండవచ్చు కానీ ఆత్మీయ దృష్టితో చదివినప్పుడే దీనిని గ్రహిస్తాడు. నేలమంటితో ఆదాము చేయబడి జీవించు ప్రాణిగా ఆయన వున్నప్పుడు పిల్లవాని చేష్టలు కలిగినవాడుగా గానీ, పరిపక్వతలేని వాడుగాగానీ ఆదాము లేడు. తనకు ఇవ్వబడిన ఆజ్ఞ ప్రకారము ఏమి చేయవలెనో తెలిసిన వాడైయుండెను.**

ఒక వేళ కొందరు అనుకొంటునట్లుగా మాట పలుకుట వలన పిల్లలు కలుగ వలసియున్నట్లయితే ఆదాము అవ్వలు నేలమట్టి తీసుకొని పిల్లలు కలుగును గాక అని అనాలి. ఈ విధముగానే ఆదాము జీవించు ప్రాణిగా చేయబడెను కనుక ఆదాము అలాగే చేయవలసి వుంది. కాని అలాగు చేయలేదు. అయితే ఆయన దేవుని కుమారుడే కాదా ? అవును నేటి

అనేక మంది అంత్యకాల వర్తమానములో వున్నామని చెప్పుకొంటూ ఆచార పూర్వక సంఘ శాఖల బోధలో నడుస్తున్న వారికన్నా మంచి జ్ఞానమునే ఆదాము కలిగియున్నాడు. జతలు జతలుగా తన వద్దకు వచ్చుచున్న సమస్తమునకు ఆయన పేరు పెట్టిన తరువాత వాటి జీవనమును గమనించిన ఆదాము తనకు జత కోసము అడవిలో వెదుకలేదు. తనకు ఒక తోడుండాలనే ఆలోచన ఆదాము కలిగిలేదు. (జ్ఞాపకం చేసుకోండి మట్టి శరీరంలో ఆత్మగా వుంచక మునుపు నరుడు స్త్రీగాను పురుషునిగాను చేయబడెను.) దీనిని ఒక్క వచనంలోనే చెప్పించుట వలన వివరణాత్మకంగా అనేకులు గ్రహింపకయున్నారు. అయితే ఆదాము తన నుండి మాంసము తీయబడి వధువును రూపించు వరకు వేచియున్నాడు.

మన ప్రభువైన యేసుక్రీస్తు చివరి ఆదాముగా వున్నాడు. ఎలాగంటే దేవుడు ఆయన ప్రాణమును కల్వరి సిలువలో పెట్టనంత వరకు వేచి వుండి ఆయన నిద్రించినప్పుడు ఆయన ప్రక్క నుండి ఆయన కొరకు ఒక వధువును రూపించినాడు. ఇది భూమికి పునాదులు వేయబడక మునుపు Logosగా వున్న దేవుని సంకల్పంలోని మర్మమై వున్నది. అయితే అనేకులు దీనిని గ్రహింపకయున్నారు. అయితే దేవుని చిత్తంలో వున్నవారు మాత్రమే. అంత్యకాల వర్తమానము నందు గలవారు మాత్రమే ఈ ప్రత్యక్షలు అనుగ్రహించబడుతుంది. దేవుడు స్త్రీని చేశాడనేది అక్షరాలా సత్యము. ఎవరి నుండి తీయబడెనో ఆ మనుష్యుని కొరకు పునరుత్పత్తి జరిగించుట కొరకు పురుషుని నుండి స్త్రీ చేయబడెను. ఎందుకనగా పురుషుని పోలిన వారిని కలిగించుటకు దేవుడు జంతువులలో ఇలా చేయలేదు జంతువులలో ప్రతి ఒక్కటి కూడా ప్రధాన సృష్టిగా వున్నాయి. అయితే స్త్రీని మాత్రమే దేవుడు ఒక మూలము నుండి తీయబడిన దానిగా చేసియున్నాడు.

## (BY PRODUCT OF AN ORIGINAL CREATION FROM MAN)

దీని వలన మనము దేవుని యందుగల ఏకత్వమును మరియు దేవుని యందు మానవుని గురించిన మర్మమును గ్రహించాలి. జంతువులలో స్త్రీ, పురుష జీవులు శరీరకలయిక జరిగినప్పుడు మాత్రమే అవి ఏకత్వమును కలిగియుంటాయి. వాటి ద్వారా కలుగు ప్రతి ఒక్క సంతానము వాటి ఏకత్వమునకు సాక్షిగా వుంటాయి. అయితే మానవుడు ఆత్మలో ఒక్కడిగా చేయబడి వుండెను. స్త్రీగాను, పురుషునిగాను చేయబడెను. దేవుడు నరునికి శరీరమును ఏర్పరచి జీవించు ప్రాణిగా చేసినప్పుడు ఆత్మగా నరుడు స్త్రీ, పురుష కలయికగా వున్నాడు. అటు తరువాత దేవుడు నరునిలో నుండి స్త్రీతత్వమును వేరు చేసి నరుని వంటి శరీరమును ఏర్పరచి స్త్రీ, నరుని యొక్క సంతానమును కలిగించుటకై ఏర్పరచెను. దీనినే ఆత్మ ప్రవచనము చెప్పెను. ఒక్కడైయుండు లాగున పురుషుడు తన భార్యను హత్తుకొనుట వలన ఏకశరీరముగా మారుచున్నాడు. (ఆత్మలో స్త్రీ, పురుష సంపూర్ణత కలుగునట్లుగా)

దీనికి సాదృశ్యముగానే యేసుక్రీస్తు నరుని రూపం దాల్చెను. పాప శరీరాకారంగా వచ్చెను. పిలిప్పి 2:7, రోమా 8:3 దీనిని బట్టి మనలను విమోచించుటకు గాను మనవంటి వాడుగా వచ్చెను. ఇప్పుడైతే ప్రభువు ఆత్మరూపముగా తాను విమోచించిన ప్రజలతో వున్నాడు (అనగా సంఘముతో) తన వధువుతో వున్నాడు. దీనిని బట్టి బహుభార్యతత్వము లేఖనాలకు విరుద్ధమని, దైవచిత్తమునకు కూడా విరుద్ధమని గ్రహించాలి. మానవుల పతనం తరువాత మాత్రమే బహుభార్యతత్వమును దేవుడు అనుమతించినట్లు చూడగలం. ఇలా పతనమైన మానవుడు జంతుజాలముతోపాటు జంతువులవలె సమానంగా ఎంచబడుచున్నాడు.

# ONE FLESH ఏక శరీరము

దేవుడు ఆదాము నొద్దకు అవ్వను తీసుకొని వచ్చినప్పుడు ఆదాము పలికిన మాటను గమనించినప్పుడు “నా ఎముకలలో ఒక ఎముక నా మాంసములో మాంసము ఇది నరునిలో నుండి తీయబడెను కనుక నారి అనబడును (ఆది 2:23)

అవ్వ అనునది స్త్రీతత్వము (స్త్రీ మూలకము)గా ఉన్నది ఇది పురుషునిలో నుండి తీయబడినది. స్త్రీ ఒకే రకమైనటువంటి అనగా ఆదాము ఎటువంటి మాంసముతో చేయబడెనో దానితోనే స్త్రీ చేయబడెను. కాని ఇద్దరూ వేరు వేరు వ్యక్తులుగా కనబడుచున్నారు. అయితే ఆత్మ ఏమని ప్రవచించెను “కాబట్టి పురుషుడు తన తండ్రిని, తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమై ఉందురు. (ఆది 2:24, 1కొ 6:16) ఆది 2:18లో వ్రాయబడిన Help, Meet ఈ రెండు పదాలకు హెబ్రి బాషలో అర్ధాన్ని చూడగా స్త్రీ పురుషునిలో సమానమైన ఆత్మీయ భాగమును శరీరమును కలది అని చెప్పవచ్చు. సమానమైన భాగములుగా వున్న ఆత్మీయ, శరీరస్థితి, శరీర నిర్మాణము గల ఇద్దరు ఏకశరీరముగా ఎలా అవుతారు అని చూస్తే తల్లితండ్రులైన స్త్రీ పురుషులు కలయిక వలన (శరీరము రక్తముల ఉత్పదనయే సంతానము)

కొందరు అనుకొంటున్నట్లుగా అవ్వ ఆదాములు సంతానోత్పత్తి కొరకు ఇరువురూ కలియుట పాపమని అంటారు. అలా జరగని యెడల అనగా వారి మాంసము, రక్తము, ఏకముకాని యెడల సంతానము ఎలా కలుగ చేయుదురు. అంత్యకాల వర్తమానమును కలిగియున్నామని అనుకొనే కొందరు ఆదాము అవ్వలు నేల నుండి మన్ను తీసుకొని పిల్లలను కలుగును గాక అను మాట పలుకుట ద్వారా ఆదాము అవ్వలకు కుమారులు, కుమార్తెలు కలుగ వలసియుండెనని నమ్ముచున్నారు. ఇలాంటి వారికి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం దొరకదు.

1. ప్రశ్న :- బైబిలు నందు పురుషుడు తన భార్యను హత్తుకొనవలెనని వ్రాయబడిన మాట నేరవేరుట ఎలా ?

2. ప్రశ్న :- నరులు నోటి మాట పలుకుట ద్వారా ఇద్దరు ఏకశరీరముగా అవుతారా ?

నా స్నేహితుడా నీవు ఎలాగున బైబిలును అర్ధం చేసుకుంటున్నావో పరిశీలించుకో నీకు నీవుగా జ్ఞానిని అనుకొని. తప్పైన రీతిగా ఉన్నటువంటి నీ ఆలోచనలు దేవుని ఆలోచనలుగా బోధించవద్దు.

అయితే బ్రదర్ గ్యాన్ మేమసలు ఆ విధంగా అంగీకరించము లైంగిక కలయిక అనేది రెండవ మార్గముగా వున్నది. ఈ విధమైన మార్గమున వారు పరీక్షింపబడ్డారు. ఆదాము పలుకబడిన వాక్యముయొక్క శక్తిగల వానిగా ఉన్నాడు. ఎలాగనగా మరియ కూడా పలుకబడినటువంటి వాక్యమైన దేవుని యొక్క ఆత్మ మరియను కమ్ముట వలన శరీర కలయికలేకనే ఆమె గర్భమును ధరించినది కానీ ఆదామైతే తన నోటి ద్వారా పలుకు (వెలవడే) మాట వలెవడి విత్తనములాగా మారి అవ్వ గర్భమునందు ప్రవేశించి అవ్వ గర్భము ధరింపవలసియుండెను అని కొందరు చెప్పవచ్చు.

ఇటువంటి సొంత సిద్ధాంతముల పట్ల మెలుకువ కలిగియుండుడి. ఇటువంటి మోసకరపు మాటలకు దూరముగా ఉండుడి. ఇలా బోధించువారు తామేమి చెప్పుచున్నారో దాని విషయమై వారికే గ్రహింపు ఉండదు. ఇలాంటి వారు వాక్యమేమి చెప్పుచున్నాదో తెలియని వారుగా ఉండి బ్రదర్ బ్రాహ్నగారి కొన్ని కోటేషన్లను ఒక చోట చేర్చువారుగా ఉన్నారు. వీరు బైబిల్ విశ్వాసులమని చెప్పుచూ బ్రన్హాంగారి వర్తమానమును తప్పైన రీతిగా మార్చుచున్నారు. ఇలాగు చెప్పుటలో మరణాంతకమైన వారి ఆలోచన బయల్పడుచున్నది. నిజానికి మరియకు

దేవునికి గల సంబంధం ఏమైయున్నది ?

ఆమె దేవుని భార్యయైయుండెనా (ఆర్.సి.ఎమ్.వారు ఇలాగు విశ్వసించెదరు) ఆమె యేసేపునకు ప్రదానం చేయబడిన భార్యయేనా ? జీవమును కలుగచేయు వాక్యమును ఎవరు పలికినట్లు ? దేవుడా (దూత ద్వారా) ? లేక యేసేపా ? దేవుడే కనుక వాక్యమును పలుకుట వలన ఈ కార్యము జరిగించిన యెడల (దూత ద్వారా) దేవుడే అవ్వతో వాక్యమును పలుకుట వలన అవ్వ గర్భవతి అయ్యి సంతానము కనునట్లు చేయవలసియున్నది. అప్పుడు ఆదాము సంతానోత్పత్తి విషయమై ఏ సంబంధము కలిగియుండక చెట్ల క్రింద విశ్రాంతి పొందువాడుగా ఉండవలసి యున్నది. దేవుని యొక్క ఆశీర్వాదమును అనగా ఫలించి విస్తరించి భూమిని నిండించు పనిని దేవుడే పూర్తి చేయవలసియున్నట్లుగా ఉండును. ఇదేనా దేవుని చిత్తము ? ఒక వేళ ఇలా చేయవలసియున్నది వాక్యమును (Speaking He word) పలుకునది దేవుడే అయినా లేక ఆదామే అయినా వారిద్దరు ఏకశరీరమగుదురు అనే ప్రవచనము అర్ధము లేనిదిగా ఉండును. దేవుని వాక్యము, ప్రవచనము ఎన్నడు వ్యర్ధం కావు అనేది సత్యము. ఆదాము తన యొక్క స్త్రీతో లైంగిక సంయోగము ద్వారా ఆదాము యొక్క సంతానము ఉత్పత్తి కాలవసియున్నది అను దైవ ఏర్పాటును సూచించునట్టి ఒక తీయబడిన తాజువలే ఈ యొక్క ప్రవచనము ఉన్నది. అయితే అవ్వ ఆదాముల కలయిక వలన జీవము కలుగవలెనే కాని మరణము కలుగుట దేవుని చిత్తము కాదు.

యేసుక్రీస్తు దేవుని నుండి వచ్చెను. యేసేపు మరియల వలన యేసు కలుగలేదు. దేవుడే ఒక పురుష కణమును స్త్రీ కణమును ఏర్పరచి ఆ రెండింటినీ కలిపి ఆ విధంగా ఏర్పడిన పిండమును మరియ గర్భములో ఉంచెను. యేసుక్రీస్తు పరిశుద్ధత మూలముగా కలుగవలసియున్నది. ఎందుకనగా ఆ విధమైన పరిశుద్ధరక్తము ఆదిపాపము యొక్క గుణలక్షణములు లేనిదిగా ఉండవలసియున్నది. అయితే దేవుని యొక్క కుమారుడు మానవుని పుట్టుకను కూడా శరీరకలయిక వలన పుట్టిన రీతిగా ఎందుకు ఆలోచన చేయుదురు ? ఈ విధమైన ఆలోచనలు సిద్ధాంతముగా బోధించుట అవివేకము. నా స్నేహితుడా (మీలో కొందరు బ్రెన్హాం బోధను ఆక్షేపనీయంగా బోధించుచున్నానని తలంచుచున్నారు అయితే నేను చెప్పునది ఏమనగా దేవుడు తానిచ్చిన లేఖనాలను ప్రత్యక్షపరచి దేనిని ప్రజలకు తెలియ చెప్పాలని చూశారో ఆ విషయమును నేను మరింత స్పష్టంగా గ్రహించియున్నాను. అయితే మరో కొందరు ఆయన ప్రసంగాలలోని కొన్ని కోటేషన్లు మాత్రమే తీసుకొని మీ సొంత ఆలోచనలను సిద్ధాంతాలుగా మార్చుచూ వాటిని బ్రన్హాం బోధగా చెప్పుచున్నారు. మీరు ఒక క్రమమైన అవగాహన కలిగి లేక దేవుని యొక్క వాక్యపు పునాదిని కలిగియుండుట లేదు. మీరు ప్రవక్తయొక్క మనస్సును కలిగియున్న వారుగాలేరు. మీరు దేవుని యొక్క వాక్యపు అగ్ని వలన దహించబడుట కంటే దూరస్థులుగా ఉండుట మీకు మేలు దేవుడు తన కృపను మీపై ఉండునుగాక) ఇకపోతే శరీర కలయిక అనునది. దేవుని యొక్క ఆలోచనో రెండవ మార్గముగా ఉన్నదా ? అని పరిశీలన చేసినట్లయితే దేవుడు తన చిత్తమును ఒక మార్గములో కనుక విఫలమైనప్పుడు రెండవదాని ద్వారా దానిని చేయబడును అని చెప్పదగునా. దేవుడు తన స్వరూపమందు నరుని పురుషునిగాను, స్త్రీగానూ సృజించెను (ఆది 1:27) అటు తరువాత వారిని పురుషునిగాను స్త్రీగానూ చేసెను. ఎందుకనగా వారు ఒకరినొకరు హత్తుకొనుట వలన ఏకశరీరముగా మారవలసియున్నది (ఆది 2:24) కల్పించిన మాటలతో దేవుని సృష్టిని ఆయన ఉద్దేశ్యమును చెప్పుటకు మనము అర్హులముకాము.

వాక్యమును పలుకుట ద్వారా అను పద్ధతిని బట్టి మనము ఆలోచన చేస్తే దానిని చేయుటకు ఆదాముకు దేవుని యొక్క ప్రత్యక్షత కలుగవలసియున్నది. కానీ శరీర కలయిక వలన మాత్రమే పిల్లలు కలుగవలసియున్నది. అది కూడా దేవుడేర్పరచిన యెదకాలము

నందు మాత్రమే జరుగవలసియుండెను. అంతేకాక ఈ లైంగిక కలయిక అనునది నిర్ణయించబడియున్న జీవపు కాలమునకు వెలుపల కూడా జరుగకూడదు. అలా జరిగినట్లయితే అది దేవుని యొక్క సంకల్ప చిత్తమును అతిక్రమించుటయే కాక అది శరీరాలను తృప్తి పరచుకొనుట మాత్రమే అవుతుంది. ఇదిగో దీనినే అవ్వకు చెప్పుట వలన అవ్వను మోసకరముగా వంచించినది. అది ఆమెలో అలాగు జరిగించినది. అటు తరువాత అవ్వ ఆదామును ఆ విధముగా చేయుటకు ప్రేరేపించినది. ఆ విధముగా నరులు పాపములో పడుట జరిగినది.

## లైంగిక వాంఛ SEXUAL DESIRE

సహోదరులారా నేడు కొందరు విలియమ్ బ్రాన్హాంగారి బోధను వెంబడించి ఆయన బోధలోని సత్యముకు విరుద్ధముగా బోధించుచూ ఆయన పేరు వాడుచున్నారు. అలాంటి వారిని సంఘశాఖల వారు నేడు బ్రాన్హామైట్స్ (లేక) బ్రెన్హామయులు అని పిలుస్తున్నారు. ఎందుకంటే ఆయన పలికిన ప్రతి మాటను వారు ఒక సిద్ధాంతంగా మార్చి వేశారు. చివరికి వారు అవ్వ ఆదాముల లైంగిక కలయిక తప్పు అని నమ్ముచున్నారు. వీరికి తోడు సంఘశాఖల వారు కూడా ఇలాగే నమ్ముచున్నారు. ఎందుకంటే లైంగిక అపవిత్రత (భ్రష్టత్వము) మనుషుల పతనమునకు కారణం అనే ప్రత్యక్షతను వారు నమ్మలేకపోతున్నారు ఆదాము తన భార్యయైన అవ్వను పిల్లలను కను నిమిత్తం కలియుటలో తప్పేమిటి అని ఆలోచన చేయుదురు.

సంతానమునకు దేవుడు నిర్ణయించిన జీవపు కాలమునకు ముందుగా ఆదాము, అవ్వలు ఏకశరీరులుగా అవుట దేవుని యొక్క చిత్తముకాదని గ్రహించాలి. ఎందుకనగా ప్రతి దానికి సమయము కలదు. ఆకాశము క్రింది ప్రతీ ప్రయత్నమునకు సమయము కలదు (ప్రసంగి 3:1) అయితే నరులు దేవునిచే నిర్ణయించబడిన ఉద్దేశ్యమును, సమయమును త్రోసివేయుట జరిగెను. ఈ యొక్క లైంగిక వాంఛ అనేది చెడు ఉద్దేశ్యమును కలిగియున్నది. కోరిక (వాంఛ) అనేది నరులు పడిపోవుటకు మూలకారణంగా మారింది. అప్పటి నుండి కూడా ఈ భూమిపైన పుడుతున్న వారు నైతికంగా కాని అనైతికంగాకానీ జరిగే శరీరముల కలయిక వలననే జరుగుచున్నది. ముందుగా నిర్ణయించినట్లు కాకా (Procreaton) శరీరములను తృప్తిపరచుకొనుట కొరకు కలుగు లైంగిక వాంఛ ఫలితంగా నరుల పుట్టుక అనేది జరుగుచున్నది.

(గమనిక :- సంతానోత్పత్తికై స్త్రీలలో అండములు విడుదల కాని సమయంలో వివాహము జరిగిన భార్యాభర్తలు శరీరకలయిక జరుగుట కూడదు అని చెప్పుట లేదు కాని ఈ యొక్క ఆదిపాపము నరుల పతనమునకు కారణమగుటయే కాక మానవుల రూప, గుణ, సారూప్యతలలో ఆత్మీయ, వ్యక్తిత్వము, రాగభావాలలో భౌతికతలలో మార్పుకు కారణమైనది. ఇందు నిమిత్తమే పౌలుగారు తన పత్రికలో రాస్తూ వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను. వేశ్యా సంగులకు, వ్యభిచారులకు దేవుడు తీర్పు తీర్చెను. హెబ్రి 13:4, 1కొరింధి 7:3-5 వచనాలు కూడా వివాహ జీవితమునకు కావలసిన ఆజ్ఞలను తెలుసుకోగలము.

సర్పము దేవునిచే సృష్టించబడిన ప్రాణులన్నింటిలోకి యుక్తిగలదిగా యున్నది. ఇది ఒక్కటి మాత్రమే మాట్లాడునట్లు చేయబడినది. ఇది ఆదామునకు దగ్గర పోలికలతో యుండినది. అయితే సర్పము దేవుని పోలికలో, స్వరూపములో దేవుని కుమారునిగా మాత్రము చేయబడలేదు. ఆదామునకు సేవకునిగా ఉండెను. అవ్వను మోసగించుటకై తనకు తాను సాతానుకు సాధనంగా వాడబడ్డాడు. (సాతానుకు తెలుసు దేవుని ప్రధాన సృష్టియైన ఆదామును తాను మోసగించలేనని అందుకే ఆదాములో నుండి తీయబడిన భాగమైన అవ్వను మోసగింప ప్రయత్నించెను) ఆదాము అవ్వను కూడుటకై దేవుడు నిర్ణయించిన సమయమునకు ముందుగానే సాతాను దీనిని జరిగించెను.

సాతాను అవ్వను దేవుడు పలికిన ఆజ్ఞలనే తీసుకొని (ఆది 3 అధ్యాయం) వాటి ద్వారా మోసగించినది. మనము గమనించినప్పుడు అవ్వకు, సర్పమునకు కూడా ఏధేనులోని ప్రతి చెట్టు యొక్క ఫలము తినుటకు మంచిగానే దేవుడు చేసెనని తెలియును. అంతేకాక మంచిచెడుల జ్ఞానము నిచ్చే చెట్టు అనగా ఏధేను తోట మధ్యలో వున్నదేమిటో (భౌతిక శరీరమనియు, అక్షరాల అది ఏధేను తోటకాదని) వారు ఎరుగుదురు అయితే ఇది మర్మమైయున్నది. ఈ చెట్టు యొక్క ఫలములు తినుట అనగా మరణపు ఫలమును తినుటయే అని దేవుడు హెచ్చరించెను. (నిజముగా విషపూరితమైన ఫలములే అయితే ఆ ఫలమును తినుట తోడనే ఆదాము అవ్వలు మరణించేవారు కదా!)

సాతాను సర్పం ద్వారా అటునిటు తిరుగులాడుమనస్సుగల అవ్వ యొక్క ఆలోచనలను ఎంతగా భ్రమపరచినదంటే తాను మోసపరచబడుచున్నానే ఆలోచన కూడా కలుగలేదు. చూడండి ఎంత తియ్యని మాటలతో సాతాను అవ్వతో మాట్లాడిందో అవ్వ ఎంతగా మారిందంటే ఆ వృక్షము ఆహారమునకు మంచిదనియు కన్నులకు అందమైనదని నమ్మేసింది. తరువాత దానిని చేయటం వలన మీరు చావరని అయితే వారి కన్నులు తెరువబడనివని దేవుని వలె మంచి చెడును ఎరుగుదురని జరుగునని ఈ విషయం దేవునికి తెలుసునని నమ్మించెను.

సర్పము మాట్లాడిన సత్యము ఎలాంటిదంటే సత్యమునే అనుమానించు విధముగా ఉండెను. ఫలము తినిన వెంటనే చావరు అనేది తాత్కాలిక సత్యం. కానీ మరణం ప్రవేశించుట ప్రారంభమైనదని గ్రహింపరు. ఇది దేవుని యొక్క సత్యము కాదు మార్పు చేయబడిన సత్యము ఒక అబద్ధమైయున్నది. అది ఒక He, దేవుని యొక్క పడిపోయినటువంటి మనుష్యులు శరీర సంబంధమైన (లోక సంబంధమైన) మంచిచెడుల జ్ఞానమునే కలిగియుందురు. కాని నిజమైన దేవుని జ్ఞానమును కలిగియుండరు. లోక సంబంధమైన జ్ఞానము, జీవము నిచ్చునట్టి ఆత్మ జ్ఞానమును చంపివేస్తుంది. అందు వలన దేవుని ఆజ్ఞ ప్రకారము ఈ చెట్టు యొక్క పండు తినుదినమున మీరు నిచ్చయముగా చచ్చెదరని చెప్పినట్లుగా అవ్వ ఆదాములు తమ శరీరముతో కూడా వెంటనే చనిపోవడం జరుగలేదు. అయితే ఆ మరణం అనేది దేవుని యొక్క షకీనా మహిమ నుండి వేరు చేయబడుట అని అర్థం.

ఇది మొదలుకొని వీరు మొదట ఆత్మీయ స్థితి నుండి తరువాత శరీరమును పాపపు క్రియల వలన మట్టి శరీరమునకు కూడా మరణము సంప్రాప్తమైనది. సాతాను అవ్వ ఆదాములను దేవుని యొక్క దైవచిత్తమైన కలయికకు వ్యతిరేకంగా ప్రవర్తించునట్లు వారిని ప్రేరేపించుటను చూచుచున్నాము. తినవద్దని చెప్పిన మంచిచెడుల జ్ఞానము నిచ్చు చెట్టు ఫలమును తినుట వలన ఈ మొదటి దంపతులు దేవుని చేత, అభిషేకించబడిన దైవీకమైన కలయికను తిరస్కరించిరి. జీవవృక్షమును ఒక వేళ అవ్వ సర్పము యొక్క మాట వినకుండ తొట్రిల్లక దేహసంబంధమైన కార్యమును చేయక దేవుడు నిర్ణయించిన (జీవపు) ఎదకాలము వరకు ఆగి దేవుని యొక్క ఆజ్ఞ మేరకు పలుకబడిన వాక్యము వలన గర్భము ధరించుటకు వేచివుండి అప్పుడు ఆదాము అవ్వను కూడుట జరిగితే వారికి కలుగు సంతానము నిత్యమైన ఆత్మీయ జీవమును కలిగియుండేవారు. అవును (యోహాను 3:3, 1పేతురు 1:23) దేవుని ప్రేమించువారు ఎల్లప్పుడు ఆయన యొక్క వాక్యపు వెలుగులో నడుస్తారు. వారు ఎన్నటికి పడిపోరు అని రాయబడిన ప్రకారము జీవవాక్యపు సూచన మేరకు నడచినప్పుడు ఇలాగున జరుగుతుంది.

## SEED WORD

ఎప్పుడైతే మనము దేవుని ఒక ఆజ్ఞను తిరస్కరిస్తామో అప్పుడే మనము దేవుని యొక్క మొత్తము ఆజ్ఞలను త్రోసివేసినట్లవుతుంది. ఎప్పుడైతే అవ్వ తన శరీరంలో ఏర్పడిన కోర్కెలను

సర్పము ద్వారా తీర్చుకొనుటకు సిద్ధపడినదో అప్పుడే తిన వద్దని చెప్పిన వృక్షఫలమును తినుట అని గ్రహించాలి. ఈ కారణంగా అవ్వ దేవుని యొక్క తీర్పునకులోనై మరణమునకు నిర్ణయించబడినది. కాని ఆదాము అవ్వను చనిపోవునట్లుగా విడవలేదు. ఎందుకనగా అవ్వ ఆదాము యొక్క శరీరములో సగభాగమైయున్నందున, ఆమెకు శిరస్సుగా యున్నందున ఆమె యొక్క నిందను భరించుటకు సిద్ధపడెను. అందువలన అవ్వ యొక్క పాపములోనికి ఆదాము నడిచినాడు. నిజానికి ఆదాము మోసపరచబడలేదు (1తి 2:14) ఆ సమయంలో ఆదామునకు తెలుసు ఆయన ఏమి చేయుచున్నాడో ఎలాగంటే మన ప్రభువైన యేసుక్రీస్తు వారు మహిమను విడచి తన యొక్క వధువును విమోచించుటకు భూమికి దిగి వచ్చుట దీనికి సాదృశ్యమైయున్నది. మొదట ఆదాము వలన ప్రతి మనుష్యునికి మరణం వచ్చెను. అయితే రెండవ ఆదాము వలన మనుష్యులందరికి జీవము వచ్చెను.

ఆదాము అవ్వలు దేవుడు చెప్పినట్లుగా తినవద్దని చెప్పిన చెట్టు ఫలమునకు దూరముగా వుండి జీవ వృక్ష ఫలము పట్ల ఆసక్తి కలిగియుండి జీవము యొక్క కాలమును బట్టి నడుచుకొనినట్లయితే. ఆదాము అవ్వలకు, నిజమైన ఏ దోషము లేనట్టి ఆత్మ సంబంధమైన సంతానము కలిగేది. దేవుడు ఆశీర్వదించబడినట్లుగా మీరు ఫలించి అభివృద్ధి నొంది విస్తరించి భూమిని ఏలుడని చెప్పినట్లుగా (ఆది 1:28), 1 పేతు 1:23) జరిగి మనుషులక మరణము అనేది లేకపోయేది. ఎప్పుడైతే ఆదామ అవ్వలు దేవుని వాక్యప్రకారముగా కాక వేరైన రీతిలో నడుచుట వలన దేవుని యొక్క జీవపు సంతానంగా కాక మరణమును కనెను. (మనం జ్ఞాపకము చేసుకొనిట్లయితే ఆదామునకు దేవుడు వ్రాత కలిగిన వాక్యములను ఇవ్వలేదు కానీ తన నోటి ద్వారాను ముఖాముఖగా షెకీనా మహిమ ప్రతి సామంత్రము వీరి యొద్దకు అనగా బిడ్డలైన అవ్వ ఆదాములకై వచ్చుచుండెను)

ఇదే కాక వారు కనుక పలుకబడిన దేవుని మాటను విధేయులై వున్నట్లయితే వారు నిజమైన దేవుని విత్తనములను (ఆత్మీయ పిల్లలను) ఉత్పత్తి చేసేవారు స్వచ్ఛమైన విత్తనం స్వచ్ఛమైన విత్తములనే ఇస్తుంది. కానీ సర్పము ద్వారా సాతాను అవ్వ యొక్క మనస్సు నందు మోసమ అనే విత్తనమును విత్తెను. అవ్వ తన మనస్సు నందు ఆ యొక్క బీజమును అంగీకరించి ఆ భావనతో ఏకీభవించుట ద్వారా తన హృదయంలో అది ఆకృతి దాల్చెను. అవ్వ తన హృదయంలో ఆలోచనగా వున్న (సామెతలు 23:7) మోసపూరిత బీజము సర్పము ద్వారా అవ్వ అపవిత్ర పరచబడిన తరువాత శరీరరూపు దాల్చెను. దీని వలన దుష్టత్వము కలిగిన బీజము – కయీను కలిగెను. కయీను సర్పము యొక్క కుమారుడు. అతడు చెడ్డ గుణములుగల బీజముగా యున్నాడు. ఈ కయీను శరీరమును తృప్తిపరచుకోవాలనే కోరిక యొక్క ఫలితముగా అవ్వకు కలిగెను. తినకూడదని దేవుడు చెప్పిన చెట్టు యొక్క ఫలమును తినుట వలన ఇది జరిగెను. యిలాగు జరిగించుట దేవుని యొక్క అసలైన పలుకబడిన వాక్యము ప్రకారము కాక వేరొక మార్గముగా వున్నది. దీని వలన మానవులు దేవుని మహిమను కోల్పోయిరి (ప్రకటన 3:23)

ఎందుకంటే అలా జత కట్టుట సృష్టికర్తయైన దేవుని పునరుత్పత్తి కొరకు నిమిత్తం ఆజ్ఞకు విరుద్ధం కనుక ఆ సమయంలో స్త్రీ గర్భములో అండములు సిద్ధపడియుండవు. స్ట్రాబెర్రీ ఫలములు ఎలాగైతే శీతాకాలములో లభించునో అలాగన్నమాట. పోతే ఒక పశువును ఎదకాలమునకు ముందుగా మనం గర్భం ధరింపచేయలేము. మానవులమైన మనము ప్రకృతిని చూసినప్పుడు దేవుని యొక్క సహజమైన మూలపుటజ్ఞ నుంచి విడివడి జీవించుచున్నట్లు గ్రహిస్తాము.

గమనిక : **(1) దేవుని యొక్క తీర్పు ఇలా వుండెను.** అవ్వ యొక్క పునరుత్పత్తి

అవయవములను ప్రసవ వేధనను అధికముగా చేయుట జరిగెను. ఎందుకనగా పాపము జరుగుటలో పాలుపొందిన శరీరభాగములు అవే అయివున్నవి. అప్పటి వరకు పురుషునితో గల సమానత్వమును స్త్రీ కోల్పోయెను. స్త్రీపైన ఆధిపత్యము ఆమె భర్తకు ఇవ్వబడెను (ఆది3:16).

**(2) ప్రభువు యొక్క రెండు ఆజ్ఞలు మీరుట జరిగినది** (ఎ) తినకూడని మంచిచెడుల జ్ఞానము నిచ్చు చెట్టు ఫలమును తినుట అనగా (ఆది 2:17) ప్రేరేపించబడిన కలయిక (కామక్రియలు) నిషేదించబడినవి. (బి) తమను పోలిన జీవులను భూమి పుట్టించునుగాక (ఆది 1:24) సహజమైన స్వచ్ఛమైన తమను పోలిన జాతి జీవులను ఉత్పత్తి చేయాలి సంకరణము నిషేదము. ఈ రెంటినీ నేడు జరిగించుచున్నారు.

ఆదాము మోసగించబడలేదు కాని తన భార్యను దేవుని తీర్పు నుండి విడుదల కలిగించు నిమిత్తము అవ్వ యొక్క పాపములో తాను భాగస్తుడయ్యెను. అందువలన అవ్వ నిమిత్తము తినకూడని చెట్టుఫలమును తినుట జరిగెను. నిజమునకు అవ్వను విడిచిపెట్టవలెను. అనగా అవ్వ ఆదామునకు లేకపోవును. అప్పుడు ఆదాము భార్యలేని వాడుగా ఉండవలెను. అయితే ఆదాము ఏకత్వము యొక్క (ప్రత్యక్షత) జ్ఞానము కలిగియుండెను. దేవుని వలన దీనిని ఆదాము తన మనస్సులో ఎరిగియుండెను. ఇక్కడ ఆదాము చేసిన పని యేసుక్రీస్తు తన వధువు కొరకు చేసిన దానికి (ఎఫెస్సి 5:23,33, కొలస్సి 3:19) సాదృశ్యమైయున్నది. తాను దేవుని యొక్క వాదననియు తాను నాశనం చేయబడదనియు ఆదాము ఎరిగియుండెను. ఆదామును నశింపచేయుట అనగా తనను తాను దేవుడు నపింప చేసుకొనుటే అయితే తనను తన భార్యను విమోచించుటకు దేవుడు ఏదో ఒక కార్యమును దేవుడు చేస్తాడని గ్రహింపు కలిగియుండెను (ఆమీన్) అదే దేవుని యొక్క ప్రత్యేక్షత. ఆదాము అవ్వకు సంతానముగా పుట్టి యుండలేదు. నిజమైన దేవుని కుమారునిగా ఉన్నాడు. అయితే అవ్వ, ఆదాములకు కలిగినవారుగా అనగా (విశ్వాసులు) నేడు తాము దేవుని కుమారులమని భావిస్తారు. కాని వారు ఖచ్చితమైన దేవుని వాక్య సత్యమును గ్రహించి తమను సరిచేసికొనలేకయున్నారు. అయితే ఆదాము ఆత్మ చెప్పు సంగతులు విను వాడుగా వున్నాడు. అందువలననే ఆదాము నిజముగా దేవుని కుమారుడు. శరీరానుసారంగా పుట్టిన వారము.

## CONCLUSION (ముగింపు) :

వారిరువురూ (ఇద్దరు) ఏకశరీరులగుదురు (ఆది 2:24, ఎఫెస్సి 5:31) అని సర్వశక్తి సంపన్నుడైన దేవుని ప్రవచనము యొక్క నెరవేర్పుగా జరుగవలసినదేమిటంటే ఆదాము అవ్వలు లైంగిక కలయిక జరుగవలసియున్నది. ఇది దేవుని ఏర్పాటైయున్నది. దీని వలననే వారు తమ సంతానమును పొందవలసియున్నది. ఇదంతయు దేవుని చిత్తములోని ప్రణాళికగాయుండెను. దీనిని వారు దేవుడేర్పచియుంచిన కాలము మరియు జీవసమయములో జరిగించ వలసియుండెను. ఈ విధంగా జన్మించు సంతానము నిత్యజీవమును కలిగియుండి యుండెడివారు. ఏలయనగా వారు దేవునివాక్యము అనగా చెప్పినట్లు జరిగించుట వలన జన్మించుట జరిగెడిది.

అయితే పురుషుడు తన భార్య యెడల దైవచిత్తమైన కలయికకై సిద్ధపడవలసి యున్నది. అయితే సాతాను అవ్వను శరీర సంబంధమైన కలయిక వైపునకు నడిపించుట చేత దేవుని ఏర్పాటు అపవిత్రమైన విధముగా మార్చబడినది. సాతాను అవ్వను ఎంతగా భ్రమింప చేసినదంటే దేవుని యొక్క ఏర్పాటు కొరకు వేచియుండుట ఆమెకు ఎంతో భారముగా తలంచి దాని కుతంత్రములో పాలుపొందెను. ఆమె రాక్షసమైన విధానములో ఎంతగా అంటే ఆమె సర్పమును తన నమ్మకమైన భాగస్థునిగా భావించునట్లుగా దిగజారి దాని చేత మోసగించబడినది. (1తి 2:14) అవ్వ చేసిన ఈ పని దేవుని మాటను తృణీకరించి దేవునికి విరోధముగా పాపము

చేసెను.

ఆదాము తన భార్య మాటను వినిన సమయములో దేవుని యొక్క ఆజ్ఞ ఏమైయున్నదో శరీర ప్రేరేపణ వలన జరిగే లైంగిక కలయిక వలన జరిగే పరిణామాలేమిటో ఆదాము పూర్తిగా ఎరిగియుండెను. మంచి చెడులను ఎరిగియుండు జ్ఞానము. దేవుని వాక్యమునకు విరోధమైనది. అందువలన ఆదాము మోసగించబడలేదు. కాని ఎరిగియుండియు అవ్వతో లైంగిక సంబంధమును కలిగియుండుటకు సిద్ధపడెను. ఇది దేవునికి విరోధమైన తీవ్రమైన కార్యమని ఎరిగియుండియు దానిలో పాలుపొందెను. అవ్వకు శిరస్సుగా వుండుట వలననూ అవ్వ పట్ల తాను కలిగియున్న బాధ్యత నిమిత్తమునూ ఆమె విమోచనము కొరకై ఆదాము అవ్వ మాటను అంగీకరించెను. అందువలననే ఆదాము మోసగించబడలేదు అని లేఖనాలు పేర్కొన్నాయి. అయితే దీని వలన మానవులు పాపములో పడిపోయిరి. దీనికి గానూ దేవుడు తన కృపను దయను మానవులపై యుంచినాడు. కనుకనే వారిని విడుచుటకు బదులుగా నిష్కళంకమైన రెండు జీవములను బలిగా ఇచ్చి రక్తమును చిందించెను. అంతేకాక వారి పాపమును కప్పుటకు వస్త్రములను ఇచ్చెను (ఆది 3:21) మానవుని విమోచన ఒక రక్షకుని వలన కలుగుతుందని, తనే దేవుని గొర్రెపిల్ల అని, స్త్రీ గర్భమున జన్మిస్తాడని ప్రవచనము కూడా చెప్పెను (ఆది 3:15)

మానవులు పాపములో పడుట జరిగిన తరువాత జీవవృక్షమును ఇక ఎవ్వరు చేరకుండునట్లు చేసెను. మానవులకు ఇది దేవుని యొక్క చిత్తమైన విధానమును ఆత్మీయ జీవమును ఇచ్చు సంబంధముగాను ఉండెను (ఆది 3:24). అప్పటి నుండి నరులలో శరీరపు తృప్తి తీర్చు విధానము వలన నరుల పుట్టుక జరుగుచున్నది. అందువలన "అందరూ పాపము చేసి దేవుడిచ్చు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23) అన్నట్లుగా జీవవాక్యమును షెకీనా మేఘపు మహిమను కూడా మనం కోల్పోయాము. కనుక ఇప్పుడు మనమందరము కూడా జీవవృక్షముగా దేవుడేర్పరిచిన మార్గంలో మనము జన్మించుట జరుగుటలేదు. ఈ కారణం చేతనే దేవుని యొక్క మూలపు వాక్యబీజము శరీరధారియైన క్రీస్తుగా మన కొరకు పంపబడెను. మనము దానిని నమ్మి ఆత్మ వలనను వాక్యమనే నీటి వలనను జన్మించుటకైన ఏర్పాటు.

ఆయన వాక్యమైన దేవుడు – దేవుని యొక్క దైవచిత్తమైన మార్గము. దేవని సత్యము – దైవీక జీవము – ఇదే జీవవృక్షము అని చెప్పబడిన వృక్షపు చిత్రణము. దీని వలననే నిజమైన జీవము కలుగుతుంది. కనుక మనం ఈ విధానం వలననే జన్మించవలసి యున్నాము. "మీరు క్షయ బీజము నుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యము మూలముగా అక్షయ బీజము నుండి పుట్టినవారు" (1పేతురు 1:23).

ఈ భూమిపైన జన్మించుచున్న ప్రతి వారు కూడా శరీర సంబంధమైన కొర్కె వలన అక్రమమైన విత్తనంగా సాతానుచే అవ్వ మోసగించబడినట్లుగా మంచిచెడుల జ్ఞానము ఇచ్చు వృక్షము అని చెప్పబడిన మార్గము వలన కలుగుచున్నారు. కానీ నిజమైన దేవుని సంతానము దేవుని వాక్యము వలన (The Logos) కలుగవలెను – అదే మూలవాక్యము పలుకబడిన వాక్యము. అలాంటి బీజమే నిత్యజీవమును కలిగియుండి నాశనము లేక జీవవృక్షముగా ఎన్నటికి నివసించును.

దేవుని యొక్క వాక్యము లేకుండా జీవము కలుగదు. (యోహాను 3:7) మీరు క్రొత్తగా జన్మించవలసియున్నది. నజరేతు వాడైన యేసుక్రీస్తుగా పిలువబడే మనుష్యునితో ఆత్మ సంబంధము వలన కలగ వలసియున్నది. ఆయన దేవుని వాక్యమైయున్నాడు. అంతేకాక మనుష్యులకు తిరిగి జీవమును ఇవ్వటానికి ఆత్మీయ ఐక్యతను కలిగించుటకు ఆయన దేవునిచే పంపబడెను. ఆ "జీవవృక్షము"మే మీకు నిత్య జీవమును ఇస్తుంది.

– – – – –

*The Eagle screams…*





*…the Dove leads.*

**PROPHETIC*REVELATION**
**Ghim Moh Estate Post Office Box 333**
**Republic of Singapore 912742**